Volume V - Issue I
January 2022

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## మన ప్రసంగాలు, మాటలు...
## ఆచరణకు నోచుకుంటున్నాయా?

# మాట నిలబెట్టుకోవాలి

ఇశ్రాయేలీయులు మళ్లీ యెహోవాను విడిచిపెట్టి అన్య దేవతలను ఆరాధించడం మొదలుపెట్టారు. అమ్మోనీయులు వచ్చి దాడి చేసి ఇశ్రాయేలీయుల మీద యుద్ధం చేసినప్పుడు ఆ అన్య దేవతలు వాళ్లకు ఏ సహాయం చేయలేదు. చాలా సంవత్సరాలు ఇశ్రాయేలీయులు కష్టాలు పడ్డారు. చివరికి వాళ్లు యెహోవాతో 'మేము పాపం చేశాము. దయచేసి మమ్మల్ని మా శత్రువుల నుండి కాపాడు' అని అన్నారు. వాళ్ల విగ్రహాలన్నిటినీ తీసి వదేసి మళ్లీ యెహోవాను ఆరాధించడం మొదలుపెట్టారు. వాళ్లు బాధపడుతుంటే యెహోవా చూడలేకపోయాడు.



యెఫ్తా అనే ఒక యోధుడు అమ్మోనీయులతో యుద్ధం చేయడానికి ఎన్నుకోబడ్డాడు. ఆయన యెహోవాతో 'నువ్వు మాకు యుద్ధంలో గెలవడానికి సహాయం చేస్తే నేను ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, నా ఇంట్లోనుండి నాకు ఎదురుగా నన్ను కలుసుకోవడానికి ఎవరు ముందు వస్తే వాళ్లను నీకు ఇచ్చేస్తాను' అని చెప్పాడు (నాయ్యా 11:30-31). యెహోవా యెఫ్తా ప్రార్థన విని యుద్ధంలో గెలవడానికి సహాయం చేశాడు.

యెఫ్తా ఇంటికి తిరిగి వచ్చినప్పుడు ఆయనను కలవడానికి ముందు ఆయన ఒక్కగానొక్క కూతురు ఎదురు వచ్చింది. ఆమె నాట్యం చేస్తూ తంబుర వాయిస్తూ ఉంది. అప్పుడు యెఫ్తా తాను చేసిన వాగ్దానాన్ని గుర్తు చేసుకుని 'అయ్యో నా కుమారీ, నీవు నన్ను బహుగా క్రుంగచేసితివి, నీవు నన్ను తల్లడింపచేయువారిలో ఒకతెవైయున్నావు; నేను యెహోవాకు మాట యిచ్చియున్నాను గనుక వెనుకతీయ లేననగా' అని చెప్పాడు (న్యాయా 11:35). అప్పుడు అతని కూతురు, 'నా తండ్రి, నువ్వు యెహోవాకు మాట ఇస్తే దాన్ని నిలబెట్టుకోవాలి. అయితే నేను ఒకటి అడుగుతాను, నా స్నేహితురాళ్లతో కలిసి రెండు నెలలు కొండలకు వెళ్లి కొంత సమయం గడిపి వస్తాను. తర్వాత నీవు మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున చేసెదనని' అతనితో చెప్పింది. యెఫ్తా కూతురు తిరిగి వచ్చి దేవునికి తన తండ్రి మాట ఇచ్చిన విధంగా చేసింది.

యెఫ్తా, అతని కుమార్తె ఇద్దరు కూడా తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నారు. మనం కూడా ఈ క్రొత్త సంవత్సరంలో మన జీవితాలను సజీవయాగంగా అర్పించుకొంటామని దేవునికి మాట ఇచ్చి ఉండొచ్చు. వ్యక్తిగత జీవితం, ఉద్యోగం, పరిచర్య విషయంలో న్యూ ఇయర్ రిజల్యూషన్స్ తీసుకొని ఉండొచ్చు. దేవునికి, కుటుంబానికి కొన్ని వాగ్దానాలు చేసి ఉండొచ్చు. అంతటితో ఆగిపోక మనమిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ఎప్పుడైతే మనం అలాగు చేస్తామో, మనతోపాటు తోటి విశ్వాసులు లేక మన కుటుంబీకులు కూడా యెఫ్తా కుమార్తె వలె మన దేవునికి ప్రతిష్టించుకొని తమ జీవితాలను సజీవయాగంగా అర్పించడానికి ఇష్టపడతారు. అట్టి కృపను దేవాది దేవుడు మనకనుగ్రహించును గాక!

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue I, January 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| విలువైన నిర్ణయాలు | 4 |
| Practice what you preach | 7 |
| మొబైల్ అడిక్షన్ | 9 |
| A Pandemic within a Pandemic | 12 |
| వినునప్పుడెల్లా మమ్మును క్షమించుము | 18 |
| యెష్షయి – దేవుని బహుమానం | 21 |
| మన మార్గదర్శి – మేరి బ్రౌన్ | 24 |
| కర్తవ్యం | 27 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
**Note:** This account is only for VV & Literature purchases

Themes for
**Feb'22 - Witness**
**Mar'22 - Excellence**
**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## Why do New Year Resolutions fail?



Mainly, because they are only a statement, or what we wish for in the coming year. There are usually no action plans, no deadlines, no backup plans. Sometimes they are unrealistic resolutions, with no other thought or plans beside the statement.

- Catherine Pulsifer

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-
హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-
సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



# విలువైన నిర్ణయాలు

– వి. గౌరి కుమారి

ఆలిస్: ఇక్కడనుండి నేను ఏమార్గంలో వెళ్ళాలో దయచేసి చెప్పవా?

పిల్లి: నీవు ఎక్కడికి వెళ్ళాలనే దానిమీద అది ఆధారపడి ఉంటుంది.

ఆలిస్: ఎక్కడికన్నది నాకు ప్రాముఖ్యంకాదు. ఎక్కడికో ఒకచోటికి చేరితే చాలు.

పిల్లి: అప్పుడు నువ్వు ఏ మార్గంలో వెళ్ళినా సమస్యలేదు.

(లూయిస్ కేరల్ రచించిన ఆలిసెస్ ఎడ్వంచర్స్ ఇన్ వండర్‌లాండ్ నుండి)

గమ్యంలేని ప్రయాణంలో ఎటు వెళ్ళాలని నిర్ణయించుకొన్నా ప్రయోజనమేముండదు. ఎంచుకోవలసిన అవసరం అంతకన్నా ఉండదు. ఏదైనా సాధించాలి అంటే ముందు ఆశ లేక తీవ్రమైన కోర్కె ఉండాలి. తినాలనే కోర్కె ఉన్నపుడు మాత్రమే ఏమి తినాలో ఆలోచించి నిర్ణయించుకొంటాం. అనుదిన జీవితంలో ఏమితిందుమో, ఏమి త్రాగుదుమో, ఏమిధరించుకొందుమో (మత్త 6:25) అని ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండి ప్రతి మనిషి చింతిస్తూ ఉంటాడు. ఈ ప్రాధమిక అవసరాలే కాక ఇంకా అనేక విషయాలగురించి నిర్ణయాలు చేయవలసి ఉంటుంది. జీవితంలో మనం చేసే అనేక నిర్ణయాలు ఆలోచించకుండా, అలవాటు ప్రకారం చేసేవే. మరికొన్ని (అంత ప్రాముఖ్యం కానివి) కొంత సమయం వెచ్చించి, ఆలోచించి నిర్ణయాలు చేస్తాం. మన జీవిత గమనాన్ని నిర్దేశించే ముఖ్యమైన నిర్ణయాలు చేయటం ప్రయాసతో కూడుకొన్నది.

"జీవితమనేది నీవు చేసే నిర్ణయాలన్నింటి సమాహారం" – ఆల్బర్ట్ కామస్

"అనేక ప్రత్యామ్నాయ అవకాశాలలో ఒక దానిని ఎంపిక చేసుకొనే మానసిక ప్రక్రియ" నే నిర్ణయం తీసుకోవటం అంటాం. దాని ఫలితం ఒక క్రియ లేక అభిప్రాయం కావచ్చును. పౌలువంటి గొప్ప భక్తుల జీవితాలను పరిశీలించినపుడు నిర్ణయాలు చేయటం జీవితంలో సహజమైన, సాధారణమైన, అవసరమైన భాగంగా కనిపిస్తుంది. కుటుంబము, ఉద్యోగము, పరిచర్యలలో టీమ్ వర్క్‌కి సంబంధించిన సమస్యల పరిష్కారానికి సందర్భానుసారమైన నిర్ణయాలు చేయడం అత్యవసరమైన నైపుణ్యం (సాఫ్ట్ స్కిల్). దైవచిత్తానుసారమైన మంచినిర్ణయాలు చేయటం ఆత్మీయ పరిపక్వతకు నిదర్శనం. అందరికీ ఉపయోగపడే మంచి నిర్ణయాలు చేయటం ఒక అద్భుతమైన కళ (ఆర్ట్).

నిర్ణయాలు తీసుకోవటం కొందరికి సులువుగా ఉన్నప్పటికీ, కొందరు చాలా కష్టపడుతుంటారు, మరికొందరు ఇతరులమీద ఆధారపడుతుంటారు. ("జ్ఞాని తన నిర్ణయాలు తనే తీసుకుంటాడు, అజ్ఞాని ప్రజాభిప్రాయాన్ని అనుకరిస్తాడు" – చైనా సామెత). చాల జీవిత ఎంపికలు అజ్ఞాతంతో కప్పబడి ఉంటాయి. ఉదా॥ భర్త లేక భార్యగా ఎలా ఉండాలో తెలుసుకోకుండానే వివాహానికి సిద్ధపడతాం. అంటే మీ జీవిత ఎంపికలు కేవలం మీరు ఏమి చేయాలనుకుంటున్నారు అనే దానిగురించి కాదు; మీరు ఎవరు కావాలనుకుంటున్నారని. విద్య, ఉద్యోగము, సేవ, వివాహము మొదలైనటువంటి విషయాలలో కొన్నిసార్లు దేవుడు అసాధారణరీతిలో నడిపించవచ్చు (అపొ 19:21). కాక పోయినప్పటికీ ఆయన మనల్ని నడిపించి, సరియైన నిర్ణయాలు చేయటానికి సహాయం చేస్తాడు.

దైవికమైన నిర్ణయాలు చేసేందుకు కొన్ని సూత్రాలు

**1.ప్రార్థనతో ప్రారంభించు**

ప్రతి ఒక్కరిపట్ల దేవునికి నిర్దిష్టమైన ప్రణాళిక ఉంది. మనపట్ల ఆయన తలంపులు ఎంతో ఉన్నతమైనవి. ప్రార్థన ద్వారానే దేవుని చిత్తాన్ని తెలుసుకోగలము (యెషయా 55:89; యిర్మియా 29:11)

**2.వివిధ అవకాశాలను అన్వేషించి నిర్ణయం తీసుకో**

ఒక పని చేయటానికున్న అనేక మార్గాలగురించి వాకబు చేసి, ప్రతి మార్గంలో ఉన్న లాభనష్టాలను బేరీజు వేసుకోవాలి.

**3.దేవుని నామానికి మహిమ తేవాలి**

నీవు చేసిన నిర్ణయం నైతిక విలువలతో కూడి ఉందో లేదో, దేవుని నామానికి మహిమ తెస్తుందో లేదో చూసుకో (1 కొరింథీ 10:31)

**4.దేవుడిచ్చే జవాబును స్వీకరించటానికి సిద్ధపడి ఉండు.**

మన పరిమిత జ్ఞానంతో చేసిన నిర్ణయాలకు కట్టుబడక దేవుని నడిపింపు కొరకు కనిపెట్టాలి (సామెతలు 3:5-6).



# నీ విలువలేవో నీవెరిగియుంటే నిర్ణయాలు చేయటం కష్టమేమీ కాదు – రాయ్ డిస్నీ

**5.విశ్వాసాన్ని సాధన చేయి**

ఆయనకు మొర పెడుతూ ఓపికతో వేచి ఉండేవారికి దేవుడు తప్పక జవాబిస్తాడు (హెబ్రీ 11:6).

**6.అనుభవజ్ఞుల సలహా తీసుకో**

ఏ విషయంలో నిర్ణయం తీసుకోవాలో, ఆ రంగంలో నిష్ణాతులై, ఆత్మీయంగా పరిపక్వత చెందిన సీనియర్ గ్రాడ్యుయేట్ లేదా మెంటర్‌తో నీవు సంగ్రహించిన సమాచారమంతా వివరించి, వివిధ ప్రత్యామ్నాయాలగురించి కూలంకషంగా చర్చించటం ఉత్తమం.

**7.ఆత్మీయతకు, దేవుని చిత్తానికి ప్రాధాన్యతనివ్వు**

మన జీవితానికి సంబంధించిన మొత్తం ప్రణాళిక దేవుడే తయారు చేశాడు. దానిని తెలుసు కోవటానికి ఆయన సహాయం చేస్తాడు. కాబట్టి ఆయనకు లోబడుతూ, ఆయన చూపిన మార్గంలో నడుస్తుంటే మంచి నిర్ణయాలు చేసేందుకు ఆయన తన కృపనిస్తాడు (కీర్తన 119:105).

“మనుషులను సంతోష పెట్లాలనే కోర్కె కంటే దేవుని సంతోష పెట్టాలనే కోర్కె నీలో బలంగా ఉంటే నిర్ణయాలు చేయటం తేలికవుతుంది” – అన్నే కోట్జర్

జీవితపు గురిని కలిగి ఉన్నప్పుడు ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలవు. ప్రతివిషయానికి సంబంధించిన సమాచారమంతా సంగ్రహించి వివిధ ప్రత్యామ్నాయాలగురించి లాభనష్టాలను బేరీజు వేసుకొంటూ, వాక్యపు వెలుగులో నిర్ణయాలు తీసుకొంటే మనకు మేలు కలుగుతుంది. ఒక నిర్ణయం తీసుకొన్నవెంటనే ఆచరణలో పెట్టాలి. ఈ నిర్ణయంద్వారా నేర్చుకొన్న పాఠాలు భవిష్యత్ నిర్ణయాలకు మార్గదర్శకాలు కావాలి.

“నీ విలువలేవో నీవెరిగియుంటే నిర్ణయాలు చేయటం కష్టమేమీకాదు” – రాయ్ డిస్నీ

మనల్ని ఎంతో ప్రేమించే దేవుడు “నీ కోరికను సిద్ధింపజేసి నీ ఆలోచన యావత్తును సఫలపరచును గాక” (కీర్తన 20:4).

**Bibliography:**

1. Decision Making by the Book, Haddon Robinson
2. Karen Wolff of Christian-Books-for-Women.com
3. Can Faith Help You Make Better Decisions? - Yaacov Cohen
4. Webster dictionary
5. The Art of Decision-Making, Joshua Rothman

వి. గౌరి కుమారి, రిటైర్డ్ లెక్చరర్ మరియు గ్రాడ్యుయేట్, తెనాలి

COVER STORY



# Practice what you preach

- G. Solomon Jitender

We have often heard the adage – “Practice what you preach!” There is nothing hidden in this statement for us to decipher. It means that very often, many of us give advice to others and preach on what we are supposed to follow, but rarely follow.

Why is practicing what we ask others to do, so very challenging? We see it down through the ages since the first man, Adam. Though not explicitly mentioned in the Bible, shifting of blame by Adam and Eve is in a sense an inability to practice what they asked each other to do. In their life in Garden of Eden, when they worked the garden and passed by the tree of the knowledge of good and evil, they would have said to each other that, “this was the tree” they were not supposed to eat the fruit of

(Gen.2:15-17). However, when tempted by Satan, both of them gave in. And we know the dreadful and eternal consequences it had on humanity.

David, as the greatest king of Israel and Solomon as the wisest king, would have narrated the importance of God's Law to their children and subjects, and have written wonderful Psalms as well as many Proverbs, eg.Ps.19: 7-11; which emphasise on obeying God's Law. Yet when it came to practical living, both of them failed.

Peter, the Lord's disciple vociferously declared that even if all the disciples fall away, he never will and, that even if he had to die, he would never disown the Lord Jesus (Mt.26:33,35)! But, we know that he emphatically denied the Lord!

So, we can understand that there is a constant battle of obedience versus disobedience, submission versus rebellion even for a child of God because of our inherent fallen nature. How can we possibly be victorious in this challenge ? Let us first acknowledge that if we do not practice what we say, we are hypocrites like the Pharisees and it's a sin! Some of us may not consider this as a serious sin, but it is.

We'll consider practical advice from God's Word in this context, which should enable practicing what we say...

1)We were once slaves to sin but through Christ have now become slaves to righteousness (Rom 6:16-18).

2)We no longer live according to the flesh, but according to the Spirit... have our minds set on what the Spirit desires. (Rom.8:4,5).

3)Also, if we truly love our neighbour (brother, sister, colleague, friend) as ourselves, which is the second greatest commandment as stated by Lord Jesus (Mt.22:39), we will certainly make every possible effort through the help of God the Holy Spirit indwelling in us to practice what we ask others to do. Otherwise we not only spoil our testimony but also cause others to stumble. "It is good neither to eat meat nor to drink wine **nor do anything** by which your brother stumbles or is offended or is made weak." (Rom.14:21,NKJV).*

Further, Paul and many disciples considered themselves as slaves of Lord Jesus Christ. (Eg. Rom.1:1, James1:1, Jude 1, Phi.1:1). Paul says in Phil. 2:7 **"... but emptied Himself *by* taking the form of a bond servant *and* being born in the likeness of men."** (NASB). The root word for **servant or bond-servant** in all these references in Greek is actually **doulos which means slave**. A slave is absolutely obedient to his master at all costs.

So dear bothers and sisters, when the Lord and His disciples considered themselves as willing slaves, how much more do we need to ? And then as true slaves of the Lord, let us willingly make sincere efforts to take up the challenge and in the power of the Holy Spirit promised to us, put into practice what we ask others to. In days to come may God help us reach a stage of maturity where we will be able to say like Paul, "Be imitators of me even as I imitate Christ" (1 Cor.11:1).

**References:**
Bible translations : NASB, NIV and NKJV.
Greek word : John Mac Arthur Commentary.
* Some words are added from other versions to NKJV for better clarity

**G. Solomon Jitender,** Worked as Bank Manager in Indian Bank and later in World Vision India at country level. Presently he is Graduate, Vidyanagar Zone

# మొబైల్ అడిక్షన్

– బ్యాలా హరిబాబు



2021 సం॥ మానవుడు తన కృత్రిమ మేదస్సుతో మొబైల్ కమ్యూనికేషన్ ఆధునిక సాంకేతికతలో **'5జి'** వైపు దూసుకుపోతూ, విపరీతంగా ఇంటర్నెట్, సోషల్ మీడియా ఉపయోగిస్తున్న రోజులు. విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులు, గేమ్‌లు, ఊహల లోకంలో విహరిస్తూ వారు అనుకున్న ప్రపంచంలో **"ఉన్నది ఒక్కటే జిందగీ"** ఎంజాయ్ చేయాలని రకరకాల వ్యసనాలను అలవాటు చేసుకొని బానిసలైన వారు ఒక పక్క, భవిష్యత్తును గూర్చిన భయంతో తరమబడుతున్న వారు మరో పక్క. ఇటువంటి వారి మధ్య తన సాక్ష్య జీవితం కాపాడుకుంటూ, దేవుని భయం కలిగి బి.టెక్ మూడవ సం॥ చదువుతున్నాడు అశ్వద్. చదువుల్లో ఫస్ట్ మరియు తన తోటి విద్యార్థులను దేవుని వైపు నడిపిస్తూ పరిచర్యలో చురుగ్గా పాల్గొనేనాడు.

అశ్వద్ క్రిస్మస్ సెలవులు ముగించుకుని హాస్టల్ చేరుకున్నాడు. తన జూనియర్స్ వైభవ్, కార్తిక్‌ని కలసి ఆప్యాయంగా పలకరిస్తూ ఇంట్లో అందరూ ఎలా వున్నారు? అని అడిగాడు.

వెంటనే ఆ... అంతా బాగానే ఉన్నారు అన్న అన్నాడు నవ్వుతూ. కానీ కార్తీక్ మొహంలో సంతోషం లేదు. ఏమైంది కార్తీక్ అలా ఉన్నావు అడిగాడు అశ్వద్. కార్తీక్ దు:ఖాన్ని దిగమింగుతూ పోయిన సం॥ కోవిడ్ వలన మా అన్నయ్యను కల్పోయాం. అది ఈ రోజే. అమ్మ ఆరోగ్యం బాగోలేదు. ఇంట్లో ఆర్థిక సమస్యలు. ఈ మధ్యే నన్ను ఎంతగానో ఆత్మీయంగా బలపరచిన మా పాస్టరుగారు మరణించారు.

నా కుటుంబంలోనే, నాకే ఎందుకు ఇలా జరుగుతుంది? అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు. అశ్వద్ కార్తీక్‌ను ఓదారుస్తూ, బాధపడకు... మన జీవితంలో జరిగే ప్రతి పరిస్థితి, ప్రతి సంఘటన, హృదయ వేదన మన అంతరంగానికే కాదు మొదటగా దేవునికి తెలుసు. **"దేవుడు వాటిని మన జీవితంలోకి అనుమతించాడంటే అది మన మేలు కొరకే. కొన్నిసార్లు మనం ఎంతగానో ఇష్టపడే వారు, ఆప్తులు మనకు దగ్గరవ్వచ్చు, దూరమవ్వవచ్చు. కొన్ని శ్రమల గుండా వెళ్ళాల్సి వస్తుంది."**

**"దేవుడు మన జీవితంలో ఒక గొప్ప కార్యాన్ని జరిగించేటప్పుడు మనకు అర్థం కాదు. కొద్ది దూరం**



**“నువ్వు కొన్నింటిని పొందుకోవాలంటే కొన్నింటిని విడిచిపెట్టాలి. శ్రేష్టమైనవి పొందుకొనుటకు కొన్నింటిని త్యాగం చేయాలి.**

**ప్రయాణం చేసాక దేవుని ఉద్దేశాలు అర్థమౌతాయి.”**

మనం ఇంకా దేవునికి సమీపంగా జీవించాలని దేవుడు ఆశిస్తున్నాడు అంటూ కార్తీక్ కన్నీళ్ళు తుడిచాడు అశ్వద్.

అక్కడే ఉన్న వైభవ్ పక్కన కూర్చుని అవును కార్తీక్ అంతా మన మంచికే అన్నాడు. అశ్వద్ వైభవ్ వైపు చూస్తూ ఇంకా ఏంటి విశేషాలు? అన్నాడు. ఏముందన్నా అంతా మామూలే అన్నాడు వైభవ్.

ఎలా చదువుతున్నావు? క్వయిట్ టైమ్ చేసుకుంటున్నావా? అడిగాడు అశ్వద్. బాగానే చదువుతున్నా కానీ ఎందుకో నేను కాన్సంట్రేట్ చేయలేకపోతున్నా. ఒక్కోసారి నేను ఏదో డిస్ట్రాక్ట్ అవుతున్నాననిపిస్తుంది. అనుకున్న పనులు సమయానికి పూర్తి చేయాలేక పోతున్నా. కొంత సోమరితనం, కొంత నిర్లక్ష్యం పెరిగిపోతుంది. ఇంతకు ముందులా ఆసక్తి చూపలేకపోతున్నా. ఎందుకు నేను ఏకాగ్రత నిలుపలేకతున్నానో అర్థం కావడం లేదు అన్న అన్నాడు.

అశ్వద్, వైభవ్ భుజంపై చేయి వేసి... అలా నడుచుంటూ బయటకు వచ్చారు.

**“నువ్వు కొన్నింటిని పొందుకోవాలంటే కొన్నింటిని విడిచిపెట్టాలి. శ్రేష్టమైనవి పొందుకొనుటకు కొన్నింటిని త్యాగం చేయాలి.”**

నువ్వు నీ స్టడీస్‌లో ఎక్సెల్ అవ్వాలంటే నీ సోమరితనాన్ని, నిద్రను, సమయాన్ని త్యాగం చేయాలి. కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలి.

ఇంకా మనం ఆధ్యాత్మికంగా ఎదగాలంటే దేవుని వాక్యాన్ని క్రమం తప్పక ధ్యానించాలి. నిర్లక్ష్యం వదిలి కొన్ని మంచి అలవాట్లు అలవరచుకోవాలి అన్నాడు. ఆధ్యాత్మికంగా ఎదగాలంటే “ఆధ్యాత్మిక అభ్యాసాలు, ఆధ్యాత్మిక అలవాట్లు” అలవరచుకోవాలి అన్నాడు.

ఊ... అలాగే అన్న అంటూ వైభవ్ ఏదో చెప్పబోతు ఆపేసాడు.

తమ్ముడూ! ఏదైనా చెప్పాలని అనుకుంటున్నావా? ఏంలేదన్న... ఏంలేదు అన్నాడు. పర్వాలేదు తమ్ముడు ఏంటో చెప్పు అన్నాడు అశ్వద్. అన్న చాలా రోజుల నుండి నీతో ఒక విషయం షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా అన్నాడు. అవునా, అయితే చెప్పు... దగ్గరగా వెళ్ళి, గొంతు సవరించుకొని నెమ్మదిగా అన్న నా మనస్సాక్షి నన్ను హెచ్చరిస్తున్నా చూడకూడదు, చేయకూడదు అనుకున్నవే చేస్తున్నా. వాటివైపే నేను ఆకర్షించబడుతున్నా,ఎలా చెప్పాలో తెలియడంలేదు అన్నాడు. అతను ఏ సమస్యను ఎదుర్కొంటున్నాడో అర్థమైంది అశ్వద్‌కి. "మొబైల్ అడిక్షన్". స్మార్ట్ ఫోన్‌కి బంధీగా అయిపోయాడు. ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడపడం, ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విటర్ వంటి సోషల్ మీడియాలో తన సమయాన్ని వ్యర్థం చేసుకుంటున్నాడు.

చూడు వైభవ్... మొబైల్ కమ్యూనికేషన్ కోసం తయారు చేయబడింది. దీని వల్ల మంచి చెడు రెండూ ఉన్నాయి. కానీ మంచికి బదులు చెడుకు ఎక్కువగా ప్రభావితం చేయబడుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా దేవుని వాక్యం ఎంతో విస్తృతంగా ప్రచారం చేయబడుతుంది. అవును అన్న అది మాత్రం వాస్తవం... అన్నాడు వైభవ్.

కానీ "మన దృష్టిని మళ్ళించి, మన దారి తప్పించాలని సాతాను ప్రయత్నిస్తుంటాడు. మనల్ని గత పాప జీవితంలోకి నెట్టివేయాలని చూస్తాడు.

**"ఈ లోకంలో ఆకర్షణీయమైన వాటిని మనకు దగ్గరగా, అందుబాటులోనే ఉండేటట్లు చేస్తాడు. పదే పదే పాపం చేయుటకు అవకాశాలు కల్పిస్తాడు. ఒకవేళ శోధనకు లొంగితే అది నీ స్వకీయ దురాశ"** అవుతుంది.

"దేవునికి మనం ఆత్మీయ జీవితంలో ఎదుగుతున్న దిగ జారుతున్న అన్ని అనుభవాలు తెలుసు. శోధనలపై మన విజయాలు, అపజయాలు తెలుసు."

మనం ఏదీ ఎక్కువగా అందిస్తామో, అంటే దేవుని వాక్యం చేత మన హృదయం నింపబడుతుంటే పాపంకు దూరంగా పారిపోతాం. కాబట్టి ఆత్మీయ ఆహారాన్ని అనుదినం అందించాలి. లేకపోతే శోధనలో పడిపోతాం.

ఇంతలో కార్తీక్ అక్కడకు వచ్చాడు. అన్న డిసెంబర్ 31 రాత్రి చర్చిలో వాచ్‌నైట్ సర్వీసు 9:30 నిమిIIలకు మొదలవుతుంది. ముగ్గురం చర్చికి వెళ్దామా అన్నాడు. అలాగే అని ముగ్గురు కలిసి ప్రార్థించుకొని ఎవరి రూమ్‌కు వారు వెళ్ళిపోయారు.

డిసెంబర్ 31 రాత్రి 9గంIIలకు ముగ్గురు క్యాంపస్ గేటు దగ్గర ఆటో కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతలో కార్తీక్, అన్న కొత్త చొక్కా వేసుకోవాల్సింది అన్నాడు. అందుకు అశ్వద్ ఏమైంది ఈ చొక్కా బాగోలేదా అన్నాడు.

ఆ... బాగుంది. అంటే కొద్ది గంటల్లో కొత్త సంII రాబోతుంది కదా! కొత్త సంIIలోకి అడుగుపెట్టే ముందు కొత్త బట్టలతో వుంటే బాగుంటుంది అన్నాడు నవ్వుతూ...

**"కొత్త సంవత్సరం, కొత్త చొక్కాతో పాటు, కొత్త హృదయం కలిగి వుంటే ఇంకా బాగుంటుంది."**

"కొత్త బట్టలు మనకు, ఎదుటి వారికి సంతోషమిస్తాయి కానీ, కొత్త హృదయం, దేవునికి సంతోషాన్నీ ఇస్తుంది..." నవ్వుతూ ఆశ్వద్ అంటుండగనే ఆటో వచ్చింది.

రాత్రి 11 గంII కావస్తుంది. ఇంకో గంIIలో కొత్త సంIIనికి ఆహ్వానం పలుకుతారు. సంఘస్తులు, వారికి దేవుడు చేసిన మేలులను, సాక్ష్యాలు చెపుతున్నారు. కొద్ది సేపటికి పాస్టరు గారు ఫిలిప్పీ 3:7-14లో నుండి విశ్వాసులు కలిగియుండాల్సిన గురిని గూర్చి బోధిస్తున్నారు. 12 గంII సరిగ్గా చర్చి బెల్స్ మోగాయి. రోడ్డుపై తమలాంటి యువ్వనస్థులు బైక్‌లపై వెళ్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ అరుస్తున్నారు.

ముగ్గురూ మోకాళ్ళని గత సంII సురక్షితంగా, సజీవంగా ఉంచి నూతన సంII దయా కిరీటంగా ఇచ్చినందుకు దేవుని స్తుతించి, కృతజ్ఞతలు చెప్పారు.

అలా బయటకు వస్తుంటే, వారి మనసుల్లో, "గత సంII కన్న ఈ సంII నిజ దేవుని ఎరుగని సమాజంలో జీవిస్తున్నప్పుడు వారు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ళు ఎన్నో ఉన్నాయి. వాటిని అధిగమించుటకు దేవుని వాక్యం చేత అంతరంగ పురుషున్ని బలపరచుకుంటూ ముందుకు కొనసాగాలి. అలాగే క్రొత్త సంIIలో వారి ముందున్న **కొత్త సవాళ్ళకు క్రొత్త వ్యూహాలను** అన్వేషిస్తూ ప్రణాళికా బద్ధంగా పరిచర్యను కొనసాగించాలని ఆలోచిస్తూ, మనసులో పార్థిస్తూ హాస్టల్ చేరుకున్నారు".

**బ్యూలా హరిబాబు,** వరంగల్



# A pandemic within a PANDEMIC

- Dr. Vennela

We are into year 2022. In the past couple of years, many of us might have had only one aim -"Let's survive this pandemic" and most of us survived the pandemic. A sigh of relief! However, the pandemic has altered our lives drastically. One of the most affected ones were our young children who were robbed of precious years of development and growth. While they were locked in doors for fear of contracting Covid 19, they were deprived of their freedom to play outdoors, freedom to meet friends and explore. They had to adapt to online education exposing them to the perils of excessive use of screen and internet. Inevitably, almost all children self-medicated themselves with some alternative recreation available on the internet. Some kids had some parental control and resorted to safer entertainment while others who had no monitoring were exposed to more adult stuff and their innocent minds were corrupted with content beyond what they could comprehend. Some other kids started playing online games.

Online games are fast, alluring, engaging and stimulating. Even if the Covid pandemic ends we are left with many new pandemics to deal with.

One of the new pandemics we are facing is the gadget addiction. Most addictions have similar symptoms and consequences. In this article, we would focus specifically on gaming addiction. Studies suggest that when individuals are engrossed in Internet games, certain pathways in their brains are triggered in the same direct and intense way that a drug addict's brain is affected by a particular addictive substance. Habits and patterns associated with addiction are typically characterized by immediate gratification (short-term reward), coupled with delayed deleterious effects (long-term costs). When children constantly receive their entertainment through computer games, they develop an increasing desire for instant entertainment which decreases their attention span and hurts their listening skills. Spanish investigators say kids who played nine hours or more a week were more likely to have social and behavioural problems.

Some of the symptoms of gaming addiction include:

- Increased **preoccupation** with gaming. Thinking of the game even while doing other activities.
- Unable to **concentrate** on the important daily activities.
- **Withdrawal** symptoms - when gaming is taken away or when it's not possible to play, the child experiences intense negative emotions like **sadness, anxiety and irritability**.
- **Tolerance** - the child has an **increasing need to spend more time** gaming and to use more exciting apps and options in gaming as time passes by to achieve the same level of pleasure and excitement.
- **Inability to reduce** playing even after being convinced of the negative consequences.
- **Unsuccessful attempts** to quit gaming.
- **Loss of interest in previously enjoyed activities** like spending time with family, playing with friends.
- Deceiving family members, being **secretive** about the amount of time spent on gaming.
- The use of gaming for numbing themselves to relieve negative moods, such as guilt or hopelessness.
- **Low school performance**, poor inter personal relationships.

In simple language, the child has lost control over his gaming behaviour and his life is being controlled by this one activity i.e., gaming.

Paul says, "I will not be mastered by anything" (1 Cor 6:12). When our precious child has become enslaved to this gaming behaviour, we as parents need to show patience and prayerfully help our kid out of this condition.

The following are some practical tips to manage your child's gaming:

- Being more patient and approaching the issue strategically is the key.
- The goal of a parent should not be to remove the child's access to these activities suddenly, which causes anxiety and frustration in the child, but to help the child find balance between time spent using these devices and time spent outdoor in nature and plenty of physical activity.
- Trying to snatch away a gadget from the child while he is playing may be counter productive communicating to the child that he or she has no self-control.
- When calling your child off a game, give them time to finish the game. Continuously being asked to get off mid-game can be frustrating and may lead to arguments.
- Ask them how much longer they will need to finish the game and then ensure they get off when the game is over.
- Another strategy is to make video game play contingent on the completion of all homework. This can ensure that necessary time is taken to complete schoolwork, again reducing the amount of time available to play video games.
- Let your child teach you one of their favourite video games and give it a try.
- This will help you communicate to your child that you are on his team.
- That you are for him and not against him.
- Talk to your child about what they enjoy about gaming and why they want to game regularly. Their answer will help you identify if there are other issues he/she may be experiencing and is using gaming as an escape.
- Distract them by planning an outing with their favourite snack etc instead of confronting them.
- Offer them more real fun filled time.
- Arrange active indoor or outdoor activities for your children and their friends.
- Encourage sport and physical activity. This can increase blood levels of serotonin and have a positive effect on mood.
- No experience beats the outdoors for stimulating all the senses. Contact with nature is as vital to kids as good nutrition and adequate sleep.

Can you get your kids outside once this week? It requires more hands-on time from the parents. This is not always easy, given the busy schedules of parents today. Isn't it high time we intervene and help our kids find their way back to normal childhood and healthy development? Wouldn't we as parents walk an extra mile and help our kids discover real world, real people and real enjoyment?

May we as parents be intentional in restoring our kid's life back to healthy normal childhood. May this new year 2022 be a year of restoration.

**Disclaimer:** **Please adhere to Covid protocol and all safety precautions laid by the government at the time of reading the article. Safety first any day!**

**Dr.Vennela,** Psychiatrist, Hyderabad

# ప్రార్థనాంశాలు

# జనవరి 2022

## ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

**స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు**

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్లన్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** విద్యార్థినీలకు జరిగిన ఇ-రిట్రీట్, హాజరైన 11 మందిలో అంగీకరించిన 7 గురిని బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సిస్టర్ అంకిత సుఖప్రసవం, సైనస్ సమస్యతో బాధపడుతున్న బ్రదర్ గోపాల్ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

అందరి ఆత్మీయ ఎదుగుదల, ఫాలోఅప్, బైబిల్‌స్టడీస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, కోవిడ్ పరిస్థితుల్లో అందరి కాపుదల, పరిచర్యలో అందరి చొరవ, ఇజియఫ్ కమిటీ కొరకు ప్రార్థించండి.

**నాచారం:** ఇంతవరకు దేవుని నడిపింపు, భద్రత, జరిగిన ఇసి, ఫాలోఅప్స్‌ను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ పరిచర్య, ఉద్యోగం, ఆత్మీయ జీవితాన్ని బాలెన్స్ చేసుకొనేటట్లు, విద్యార్థినీలు ఎవరూ లేనందున విద్యార్థినీల పరిచర్య కొరకు, సిస్టర్ లీనా ఫ్రాంక్లిన్ మరియు దెబోర ఫ్రాంక్లిన్ (బ్రదర్ టి.బి ఫ్రాంక్లిన్ కుటుంబం) ల ఆదరణ కొరకు ప్రార్థించండి.

**శంకర్‌పల్లి:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, విద్యార్థినీల బిబియస్‌లు, బ్రదర్ శరత్ మరియు సిస్టర్ అరుణ కుటుంబానికి దేవుడనుగ్రహించిన పిల్లలను బట్టి (ట్విన్స్) స్తుతించండి.

ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, వారి ఆత్మీయ ఎదుగుదల, విద్యార్థుల బైబిల్ స్టడీస్ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

సెమిస్టర్ పరీక్షల కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, ఇంతవరకు దేవుని కాపుదల, జరిగిన క్రిస్మస్‌లను బట్టి స్తుతించండి.

స్టాఫ్ బ్రదర్ అప్పారావు ఆరోగ్యం, సిస్టర్ ప్రియదర్శిని పిహెచ్‌డి సబ్మిషన్, సిస్టర్ మనీషా పై చదువులు, విద్యార్థుల పరీక్షలు, ప్రాక్టికల్స్ కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటి జోన్:** ఇంతవరకు దేవుని భద్రత, మంచిగా జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, డాక్టర్ శ్రీవాణి ట్రాన్స్‌ఫర్, పక్షవాతంతో బాధపడుతున్న బ్రదర్ సుబ్బారావు తండ్రి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** పరిగి, వికారాబాద్‌లలో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో రక్షణ పొందిన వారు ఇబియస్‌కు వచ్చునట్లు, ఔట్‌రీచ్ సెంటర్స్ కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, క్రిస్మస్ పాటను రాసిన బ్రదర్ నోవహును బట్టి స్తుతించండి.

అంగీకరించిన వారి ఫాలోఅప్, ఇబియస్, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన క్రిస్మస్ ప్రోగామ్‌కు హాజరైన 700 మంది విద్యార్థులు, 81 మంది రక్షణ పొందినందుకు స్తుతించండి.

జరగనున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్, హాస్టల్స్‌లో విద్యార్థులను

సిద్ధపరచునట్లు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ఆరోగ్యం, ఆర్థిక అవసరాలు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)**
**కరీంనగర్ - సహో.డి.రాము**
**స్టాఫ్:**
**కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి**
**స్టాఫ్ కో-ఆర్డనేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్**

**కరీంనగర్:** క్రమంగా జరుగుతున్న ఇబియస్, ఇజియఫ్, జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

జరగనున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్, కరీంనగర్, పెద్దపల్లి, జెజిఎల్‌లలో డిటిల కొరకు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ కొండగట్టు:** ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

క్యాంపస్‌లో జరగనున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**జగిత్యాల:** ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, జరుగుతున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

చర్చి విద్యార్థులకు బిబియస్ ఆరంభం, డిటికి విద్యార్థుల సిద్ధపాటు, యంపిసిలు మంచిగా జరుగునట్లు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, హాజరైన 30 మంది విద్యార్థులలో 15 మంది రక్షణ పొందినందుకు స్తుతించండి.

జరగనున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా కొనసాగునట్లు ప్రార్థించండి.

**జమ్మికుంట:** ఎస్తేర్ ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

సంతానం కొరకు ఎదురుచూస్తున్న బ్రదర్ తిరుపతి మరియు సిస్టర్ జ్యోతిల కొరకు, ప్రీ క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**నిర్మల్:** విద్యార్థుల పరీక్ష ఫలితాల్ని బట్టి స్తుతించండి.

సిస్టర్ నిస్సి సిటెట్ ఎగ్జామ్ కొరకు, సాత్విక పీజీ ఎగ్జాం కొరకు ప్రార్థించండి.

**కాటారం:** క్రమంగా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలు, ఇబియస్, ఇజియఫ్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మంచిగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఫాలోఅప్, సిస్టర్ సంధ్య మరియు బ్రదర్ రాజ్‌కుమార్‌ల ట్రాన్స్‌ఫర్ కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, జనవరి 10-14 వరకు జరిగే డిటి క్యాంప్, నగేష్ యొక్క అమ్మ ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, వివాహాల కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఖమ్మం - సహో.సుధాకర్**
**వరంగల్ - సహో.టి.నాగరాజ్**
**స్టాఫ్:**
**వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు**

**వరంగల్:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్, యంపిసిలు, బిబియస్‌లు, ఇబియస్‌లు క్రమంగా జరుగునట్లు, సీనియర్ విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**మధిర:** అంగీకరించిన విద్యార్థులను బట్టి స్తుతించండి.

నూతనంగా గ్రాడ్యుయేట్స్ చేర్చబడునట్లు, నూతనంగా అంగీకరించిన వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**కారేపల్లి:** కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు ప్రార్థించండి.

**కల్లూరు:** ఇసి మంచిగా జరిగినందుకు స్తుతించండి.

రజనికాంత్, కార్తిక్, బాలు, బాలప్రవీణ్‌ల ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. బి. విజయ్ కుమార్**
**మెదక్ - సహో. ఇమ్మాన్యుయేల్**
**స్టాఫ్:**
**సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష**
**కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి**

**పతాన్‌చెరువు:** జరిగిన 5 క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బండ్లగూడ క్రిస్మస్ మంచిగా జరిగి 70 మందిలో 40 మంది అంగీకరించినందుకు స్తుతించండి.

అంగీకరించిన వారి ఫాలోఅప్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** డిసెంబర్ 12న జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్, హాజరైన 30 మంది విద్యార్థులలో 15మంది రక్షణ పొందినందుకు స్తుతించండి.

జరగనున్న రెండవ క్రిస్మస్ ప్రోగ్రామ్, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా కొనసాగునట్లు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఇంతవరకు జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్ సునీల్ పెబ్బేర్‌లో ఉద్యోగంలో జాయిన్ అయినందుకు స్తుతించండి.

క్రమంగా ఇబియస్, బిబియస్, యంపిసిలు, క్రిస్మస్ ఫాలోఅప్‌లు జరుగునట్లు, రక్షణ పొందిన వారు ప్రభువులో స్థిరంగా నిలిచియుండునట్లు, సిస్టర్ పార్వతి సాంబిరెడ్డికి జోనల్ ట్రాన్స్‌ఫర్, స్టాఫ్ బ్రదర్ శ్రీనివాస్ కుటుంబం కొరకు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** బ్రదర్ రోసయ్య వివాహం మంచిగా జరిగినందుకు, జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, పరిచర్యలో సింగిల్ గ్రాడ్యుయేట్స్ చొరవ, భుచానెపల్లిని రీచ్ అవగలిగినందుకు స్తుతించండి.

బ్రదర్ రమేష్ భార్య మానసిక స్థితి మెరుగుపడునట్లు, బ్రదర్ అనిల్‌కు మంచి ఉద్యోగం వచ్చునట్లు, నూతనంగా ఒక కుటుంబం చేర్చబడునట్లు, క్రిస్మస్ ఫాలోఅప్స్, విద్యార్థుల పరీక్షల సిద్ధపాటు, అందరికి మంచి ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
కోదాడ – సహో.సి.హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**మిర్యాలగూడ:** జరిగిన ఫెలోషిప్ రిట్రీట్, జరుగుతున్న 3 ఇబియస్ సెల్స్‌ను బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్ సెల్స్ అర్థవంతంగా జరుగుతున్నందుకు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, అందరి కుటుంబాలు మరియు పిల్లలు కొరకు, రూత్ ఆంటీ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్, మెట్‌పల్లిలలో జరిగిన క్రిస్మస్‌లు, హాజరైన వారిని బట్టి, వార్షిక ప్రణాళిక, క్రమంగా జరుగుతున్న ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లు, ప్రేయర్ వాక్స్, కంబైన్డ్ గ్యాదరింగ్‌ను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల పరీక్షలు, డిటి, బ్రదర్ గంగారావు తల్లి ఆరోగ్యం, గ్రాడ్యుయేట్ కుటుంబాల భద్రత, అందరి ఆత్మీయ ఎదుగుదల, విద్యార్థులు క్రమంగా మౌనధ్యానం చేసుకొనేటట్లు, పరిచర్య అర్థవంతంగా, ఫలభరితంగా జరుగునట్లు ప్రార్థించండి.

**భువనగిరి:** కంబైన్డ్ గ్యాదరింగ్ మంచిగా జరిగినందుకు, జరిగిన సెమి క్రిస్మస్‌లు, హాజరైన 90 మందిని బట్టి, ఒక స్థానిక విద్యార్థి ఇయుకు అటాచ్ అయినందుకు స్తుతించండి.

క్రిస్మస్ ఫాలోఅప్, బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల, పాలిటెక్నిక్ విద్యార్థుల పరీక్షలు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు మరియు వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్య, ఉద్యోగాల బ్యాలెన్స్ కొరకు, అందరి ఆర్థిక అవసరాలు, గ్రాడ్యుయట్స్ పిల్లల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల, కృప మరియు గ్రేస్‌ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**దేవరకొండ:** బ్రదర్ సంజయ్ బాబు మరియు సిస్టర్ దీపికలకు దేవుడనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

దేవరకొండ సెమీ క్రిస్మస్ కొరకు ప్రార్థించండి.

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి



ఫిబ్రవరి నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు జనవరి **15**వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

> “ ప్రార్థన విలువేంటో ప్రార్థన ఎంత అమూల్యమైనదో నీకు బాగా తెలుసు. అది ఈ లోకంలో ఉన్న అన్నింటికన్నా అత్యంత విలువైనది. అంతటి విలువైన ప్రార్థనను ఎన్నటికీ నిర్లక్ష్యం చేయకు.
>
> – సర్ థామస్ బకన్

# వినునప్పడెల్లా మమ్ము్మను క్షమించుము



– శామ్యూల్ రాజు

పరిశుద్ధుడైన దేవుని మానవుడు సమీపించలేడు, మానవుని పాపం శుద్ధి చేయబడిన తర్వాత మాత్రమే అతడు సమీపించగలడు.

**సందర్భం**

దేవుని చిత్తానుసారముగా మందిరపు పని అంతటిని సంపూర్తి చేసి మందసమును సీయోను అను దావీదు పురము నుండి తీసుకొని వచ్చి అది ఉంచవలసిన స్థలంలో ఉంచి, అంటే గర్భాలయమనే అతివరిశుద్ధ స్థలంలో ఉంచినప్పుడు మేఘము యెహోవా మందిరమును నింపగా యెహోవా తేజోమహిమ మందిరంలో నిండుకున్నప్పుడు ఆ కారణం చేత యాజకులు అక్కడ నిలిచి సేవ చేయలేకపోయారు.

అది చూచిన సొలోమాను దేవుని ఆరాధించి దేవుడు ఏ విధముగా తాను ఇచ్చిన మాటను నెరవేర్చాడో తెలియజేస్తూ జనులకు వివరిస్తూ చేసిన శ్రేష్ఠమైన మరియు అద్భుతమైన పార్థన ఇది. సొలోమోను చేసిన ప్రార్థనలోని ఈ క్రింది పాఠాలను నేర్చుకొందాం.

**1.వినునప్పుడెల్ల మమ్ము్మను క్షమించుము ( 1 రాజులు 29–31 వచనాలు)**

- మనం మన వ్యక్తిగత పాపాన్ని ఒప్పుకోవాలి.
- పాపం చేయకుండా ఉండలేనంత దుర్మార్గత, దౌర్బల్యం మనలో ఉందని గ్రహించి ఒప్పుకోవాలి. నిత్యము ఇది చేయాలి.
- మనం చేసే వాటిలో చాలావరకు పాపమని గ్రహించం. ఇటువంటివి చాలా గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. వీటిని మనం కదిలించి ప్రతి పాపాన్ని పేరు పేరునా ఒప్పు కోవాలి.
- మంచిగా చలామణి అవుతూ మనతోటి వారి విషయంలో ఏమైనా తప్పిదాలు చేసామేమో గుర్తించి ఒప్పుకోవాలి.
- మనము చేసేవి మనకు కనబడ లేనతంగా అయిపోయాయేమో పరిశోధించుకోవాలి.

> "ఆత్మీయ పరిణతి కలిగిన వ్యక్తి తాను చేసే ప్రార్థనలో ఎక్కువ శాతం తనని తాను దేవుని సన్నిధిలో ఒప్పుకుంటాడు

ప్రార్థన ప్రారంభించినపుడు నేను దుర్మార్గుడను నన్ను క్షమించు అని అడిగే ధైర్యం మనలో ఉందా? సుంకరికి ఉన్న గొప్ప ప్రార్థనా విధానం దానిలో ఉన్న సారాంశం మనకు తెలుసా? ఆలోచించ వలసిన సమయం వచ్చిందేమో.

వీటిని మనం ఒప్పుకోకపోతే ప్రభువు దినాన్న ఆయన అన్నీ బహిర్గతం చేస్తాడు.

మనం చేసే పాపము మనకు, దేవునికి మాత్రమే తెలుసు. వాటి గూర్చి కన్నీళ్లు కార్చి ఒప్పుకోకపోతే తీర్పులోనికి వస్తాం. మన పాపాన్ని ఒప్పుకొని కడుగుకొంటున్నప్పుడు మన ప్రార్థనకు జవాబు వస్తుంది. 1 యోహాను 3:21 లో చెప్పబడిన రీతిగా హృదయం సమ్మతి అవుతుంది. అంతేకాదు మనం ధైర్యంగలవారమవుతాం.

"ఆత్మీయ పరిణతి కలిగిన వ్యక్తి తాను చేసే పార్థనలో ఎక్కువ శాతం తనని తాను దేవుని సన్నిధిలో ఒప్పుకుంటాడు."

**2. నీ తట్టు తిరిగి ప్రార్థన చేయునప్పుడెల్ల వారిని క్షమించుము (33-40 వచనాలు)**

పాపం కుటుంబంలో అసమాధానాన్ని తీసుకు వస్తుంది. పాపం మన చుట్టూ ఉన్న పరిస్థితులను ప్రతికూలంగా మార్చుతుంది. పాపం నెమ్మదిలేకుండా చేస్తుంది. పాపం సమస్యలన్నిటికీ మూల కారణం అవుతుంది

అప్పటి ఇశ్రాయేలులో...

వర్షం లేదు, కరువు, పురుగులు, తెగుళ్ళు, మనోవ్యాధి.

వీటన్నిటికీ కారణమైన పాపాన్ని ఒప్పుకున్నప్పుడు క్షమించమని సొలోమోను ప్రార్థించాడు.

చాలా కుటుంబాలలో తీరని సమస్యలకు తమ వ్యక్తిగత పాపం అని గ్రహించడానికి బదులు ఇతరులను నిందించడం మనలో జరగడం లేదంటారా? ఎంతమంది కరోనా వైరస్ విషయంలో తమ పాపాన్ని ఒప్పుకుంటున్నారు?

కారణం ఎవరైనా కావచ్చు కానీ మనమందరం చేయాల్సినది ఒక్కటే. వ్యక్తిగత పాపాన్ని ఒప్పుకోవాలి. ఇలా చేయడంద్వారా ఈ పరిస్థితి తొలగిపోయేలా చేస్తున్నామా లేక ఎవరు ఎలా పోతే నాకేంటి అనే ధోరణిలో ఉన్నామా?

విశ్వాసులైనవారు చేసే ప్రార్థనలో తమ వ్యక్తిగత పాపాన్ని ఒప్పుకోవడం ద్వారా దేశానికి మేలు చేసినవారమౌతారేమో ఆలోచించండి.

**3. పశ్చత్తాపపడి నీకు విన్నపములు చేసినప్పుడు వారిని క్షమించుము (46-52 వచనాలు)**

మన దయనందిన జీవితంలో మనం చేసిన వ్యక్తిగత పొరపాట్ల వల్ల పాపపు ఊబిలోకి వెళ్లి దానిలోనుండి వెలుపలకు రాలేనటువంటి స్థితి అంటే.....

- దేవుని చిత్తానికి వ్యతిరేకంగా చేసిన పనులు
- సామర్థ్యానికిమించి అప్పులు చేసి దానిలో నుండి బయటకు రాలేకపోవడం
- అనాలోచితంగా పెట్టుబడులు పెట్టి నష్టం పొందు కోవడం
- లోకంలో ఉన్న పాపపు సంబంధాలలో దూరి వాటిలో నుండి బయటకు రాలేనటువంటి స్థితి అంతేకాకుండా ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి.

వీటి విషయంలో నిజముగా పశ్చాత్తాపపడి క్షమించమని అడిగితే అదే మనలో మార్పునకు నాంది పలుకుతుందేమో ఒక్కసారి ఆలోచిద్దామా!

పూర్ణ హృదయంతో పూర్ణ ఆత్మతో ఆయనవైపు తిరిగితే మనపైన ఉన్న భారమంతటిని ఆయన తీసివేస్తాడు.

దైవ చిత్తానుసారమైన దుఃఖం రక్షణార్థమైన మారుమనస్సు కలిగిస్తుంది (2 కొరింథీ 7:10).

**4. విన్నపములు విని వారి కార్యం సఫలం చేయుము (44-45)**

ఈ రీతిగా మనం వ్యక్తిగత పాపాన్ని ఒప్పుకోవడం ద్వారా మన ప్రతి పోరాటం మనశత్రువైన

సాతానుతోనే కాబట్టి దేవుడే మన పక్షంగా యుద్ధం చేస్తాడు. అంతేకాదు, దేవుని చిత్తానుసారంగా మనం ఏమి చేయాలనుకుంటున్నామో దానిని ఖచ్చితంగా దేవుడు చేస్తాడు. ప్రతి ప్రార్థనకు జవాబును పొందుకుంటాం.

**ముగింపు**

వదలక, విడువక తోడుగా ఉంటాడు. ఎవరో ప్రార్థన చేయడం కాదు మనకోసం మనం చేయాలి. పాపాలన్నీ క్షమించబడాలంటే సిలువవైపు చూడాలి అదే మనకు శ్రేయస్సుకరం. నీతి నిర్ధారణ అవుతుంది. మాట ఇచ్చినదేవుడు మాట ఎన్నడూ తప్పడు. ఆయన చిత్తంలో ఎలా నడవాలో ఆయనే చూపిస్తాడు. మనం చేయాల్సిందల్లా ఆయనకు లోబడుట మాత్రమే.

మనగురించి మనం తెలిసికోవడం ప్రారంభిస్తే మన పాపాలన్నీ కనబడతాయి. ఇది నిరంతంరం జరగాలి. మనపై ఉన్న గొప్ప పాపపు భారాన్ని దేవుడు తొలగించి ప్రతీ ప్రార్థనకు జవాబిస్తాడు

**శామ్యూల్ రాజు,** కందుకూరు

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

# St. Paul's run



## Paul ran

### *for...*

Crown
Prize
Goal
Achievement
Winning the people
Glory of God

### *with...*

Aim
Vision
Mission
Passion
Pain to gain
Dedication
Zeal
Desire
Focus
Boldness
Willingness
Strategy
Commitment
Discipline

### *to ...*

get Award/Reward
please His master
accomplish the task

**- A.J. Anand Raj,** Nizamabad



# యెష్షయి – దేవుని బహుమానం

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

– వి. రవి. ప్రసాద్

యెష్షయి అనే పేరు 'దేవుని బహుమానము' అని అర్థం ఇస్తుంది. పేరుకి తగినట్లుగా, దేవుని హృదాయానుసారమైన బహుమానాన్ని బహుకరించగలిగాడు యెష్షయి. "సౌలు వేలకొలదియు, దావీదు పదివేల కొలదియు (శత్రువులను) హతము చేసిరని... విజయయోత్సహాలతో వస్తున్న సమూహానికి తెలిసింది, దావీదు! యెష్షయి కుమారుడు అని. దావీదు ఓ గొప్ప రాజే కానీ, దావీదుని చాలామంది 'యెష్షయి కుమారుడైన దావీదు' అని పిలిచేవారు. దేవుని హృదయానుసారమైన రాజుకి చిరునామాగా (1 సమూ16:1,12), దేవుని ఉద్దేశాలకు వ్యతిరేకంగా ప్రవర్తించి నెమ్మది లేని రాజుకు సమాధానాన్ని తెచ్చే చిరునామాగా (1 సమూ16:18,23) యెష్షయి ఉన్నాడు.

యెష్షయి బేత్లెహేములో నివసించిన యూదా గోత్రికుడు. ఈయన బోయజు, రూతుల కుమారుడైన ఓబేదుకు పుట్టినవాడు.

ఇతనికి దేవునినుండి ప్రత్యేకమైన సమాచారం ఏమీ లేనప్పటికీ, దేవుని ప్రణాళికలకు, ఉద్దేశాలకు తగినట్టుగా ముందుగానే తనను, తన సంతానాన్ని సిద్ధం చేసినట్లు అర్థమవుతుంది. 1 సమూ16వ అధ్యాయంలో జరిగిన సంఘటనను బట్టి ఈ క్రింద చూపబడిన ప్రత్యేక లక్షణాలు, దేవుని ప్రణాళికలు యెష్షయి జీవితంలో స్పష్టంగా నెరవేర్చుటానికి కారణమైనవని అర్థంచేసుకోగలం.

## సిద్ధపాటు

యెష్షయి తన పిల్లలను దేవునికి ఉపయోగకరంగా ఉండేటట్లు ముందుగానే సిద్ధపరచినట్లు తెలుస్తుంది. దేవుడు మనలను మన కుటుంబాలను, పిల్లలను తన ప్రత్యేకమైన ప్రణాళికల కోసం సిద్ధపరుస్తూ ఉంటాడు. సామర్ధ్యాలను, సదుపాయాలను సమకూరుస్తూ ఉంటాడు. వాటిని అర్ధం చేసుకుని దేవుని పనికోసం, దేవుని ఉద్దేశాలు నెరవేర్చబడటానికి మనం మన కుటుంబాలు, దేవుడు మనకిచ్చిన పిల్లలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.

## సమర్పణ

యెష్షయి, తన కుటుంబం దేవుని చిత్తానికి అందుబాటులో ఉంటూ, ఆయన పనికి సమర్పించుకున్నారు. దేవుని దగ్గర నుండి మనం చాలా ఆశ్వీరాదాలు పొందుకుంటాం. ఆయన ఇచ్చిన సదుపాయాలను ఉపయోగించుకుంటాం. కానీ ఏ సమయంలోనైనా, ఏ పరిస్థితిలోనైనా, ఏప్రాంతములో ఉన్నా దేవునికి, ఆయన చిత్తానికి, ఆయన ఇష్టానికి, ఆయన పనికి సమర్పించుకోవాలి.

## సహనం

యెష్షయి, తన పిల్లలను, దేవుని చిత్తానికి సమర్పించుకుని, సిద్ధపరచుకునే విషయంలో చాలా ఓర్పు కలిగి ఉన్నట్లు చూడగలం. యెష్షయి కుమారులను ఒకరి తరువాత ఒకరిని సమూయేలు ముందు నిలపెడుతున్నప్పుడు, సమూయేలు ఈయన కాదు, ఈయన కాదని చెపుతున్నప్పుడూ కూడా నిరుత్సాహపడకుండా ఓర్పుతో చివరి వరకు, దేవునికి కావలసినది, కోరుకున్నది ఇచ్చేవరకు స్థిరంగా నిలచి ఉన్నాడు. మనం చాలాసార్లు చుట్టూ ఉన్న పరిస్థితులవల్లనో, వ్యక్తులవల్లనో దేవుని ప్రణాళికలో నుండి తప్పిపోతాం. స్థిరంగా ఓర్పుతో నిలబడలేము. కొన్నిసార్లు దేవుని కార్యాలు దేవుని నిర్ణయ కాలంలో జరగడం వల్ల ఆలస్యం కావచ్చు. లేదా, మనలో సరైన రీతిలో మార్పు తీసుకొచ్చే వరకు దేవుడే ఆలస్యం చేయవచ్చు. దేవుని ఇష్టాన్ని దేవుడు కోరుకున్నది జరిగించేవరకు ఓర్పుతో (సహనంతో) స్థిరంగా నిలబడాలి.


## సంపూర్ణత

సమూయేలు దావీదుని చూసినప్పుడు నేను కోరుకున్న వ్యక్తి ఈయనే అని దేవుడు స్పష్టంగా చెప్పాడు. ఆ వ్యక్తి గూర్చే దేవుడు నా హృదయానసారుడు అని సాక్షం కూడా పలికాడు. యెష్షయి సిద్ధపాటు, సమర్పణ, స్థిరత దేవుని చిత్తంలో సంపూర్ణత వచ్చేవరకు వేచిచూస్తూ, ప్రయత్నం చేస్తున్నట్లు అర్ధమవుతుంది.

మీ తరువాత మీ పిల్లలకు దేవుని ఉద్దేశాలు తెలియచేయాలని తండ్రులకు దేవుడు భాద్యత (ద్వితీ 6:7) ఇచ్చాడు. తండ్రులు పిల్లలకు మాదిరిగా ఉండాలన్నదే, క్రమశిక్షణలో పెంచాలన్నదే దేవుని ఏర్పాటు (ఎఫెసీ 6:4). దావీదుకు దేవునియెడల ఉన్న భయము, భక్తిని బట్టి ఆలోచన చేస్తే యెష్షయి తండ్రిగా తన బాధ్యతను దేవుని చిత్తానుసారముగా, సంపూర్ణంగా నెరవేర్చినట్లు తెలుస్తుంది. యెష్షయిని మాదిరిగా కలిగి, దేవుడు మనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమముగా నెరవేరుస్తూ, స్థిరంగా, సంపూర్ణగా, సహనంతో, సిద్ధపాటు కలిగి దేవునికి సమర్పిచుకొని, దేవుని పనిని ప్రణాళికలను నెరవేర్చటానికి సిద్ధంగా ఉండాలి.


---

వి. రవి. ప్రసాద్
ఆర్ అండ్ డి ప్రొఫెషనల్, సైదాబాద్



# జనవరి '22 పజిల్

## తీతుకు (1- 3 అధ్యాయాలు)



**అడ్డం**

1. పరపక్షమందుండువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గుపడాలంటే ఏ విషయంలో మాదిరిగా కనుపరచు కొనవలెను.

4. వృద్ధులు దీనిలో లోపములేనివారుగా ఉండాలి. దానిలో నాల్గవది.

7. పెద్దలును ఈ విషయమై నేరము మోపబడనివారై, అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలుగలవాడునై యున్నవారిని నియమించాలి.

10. ధర్మశాస్త్ర వేదిలలో ఒకరు,

12. పౌలు నికొపొలిలో శీతకాలము గడపవలెనని నిర్ణయించుకొని ఇద్దరిలో ఒకరిని తీతుకు వద్దకు పంపదలచెను. ఆ ఇద్దరిలో ఒకరు (కుడి నుండి)

14. పౌలుకు సువార్త ప్రకటనవలన దేవుని వాక్యం ఎప్పుడు బయలు పరచబడెను?

16. అధిపతులకు, అధికారులకు లోబడి విధేయులుగా ఉంటూ ఎవరి యెడల సంపూర్ణమైన సాత్వికము కనుపరచవలెను

17. పెద్దలు దుర్వ్యాపారము విషయమై నేరము మోపబడనివారై -------- కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునైయున్న యెడల అట్టివానిని పెద్దలుగా నియమించాలి.

18. సున్నతి సంబంధులు, అవిధేయులు, వదరుబోతులను, మోసపుచ్చువారిని ఏమి చేయాలి.

**నిలువు**

1. దీని నుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మన కొరకు అర్పించుకొనెను.

2. దేవుడు ఏర్పరచుకొనిన వారి ------ నిమిత్తమును... తీతుకు శుభమని చెప్పి వ్రాయునది.

3. ఉపదేశము మాన్యమైనదిగా ఉండాలి కానీ ఇలా ఉండకూడదు.

5. అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకునివలె నిందారహితుడై యుండాలి కానీ దీనిని అపేక్షించవద్దు.

6. ----- కలహములును ధర్మశాస్త్రమును గూర్చిన వివాదములును నిష్ప్రయోజనమును వ్యర్థమునై యున్నవి.

9. గృహనిర్వాహకునికి ఉండకూడని లక్షణాలలో ఇది ఒకటి.

11. అధ్యక్షుడికి ఉండవలసిన లక్షణాలలో మొదటిది (క్రింద నుండి)

13. వీరికి ఏదియు పవిత్రమైనది కాదు.

15. సంపూర్ణాధికారముతో దేనిని ఖండించాలి?

వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

✦✦✦✦✦✦✦✦

## డిసెంబర్ '21 పజిల్ - 2 పేతురు (1- 3 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. అమూల్యమైన విశ్వాసము
3. భక్తితోను
4. దీర్ఘశాంతము గలవాడై
6. నీతిమంతుడుగు లోతు
7. కడవరి స్థితి
9. గార్దభము
11. ఆకాశములు
14. డంబపు మాటలు
15. నిష్కళంకులుగాను
16. జాగ్రత్తపడుడి

**నిలువు**

1. అనుభవపూర్వకముగా
2. బిలములలోనికి
5. ప్రవచనము
8. అత్యధికములునైన
10. గాడంధకారము
12. కాచుకొనియుండుడి
13. బహుమానము

**విజేత**

గని లక్ష్మీ నరేష్, అమీర్‌పేట్



# మన మార్గదర్శి - మేరీ బ్రౌన్

**(భారతదేశంలో మహిళా వైద్య శిక్షణను ప్రారంభించిన తొలి మిషనరీ వనిత)**

- రూత్ వినయ్

డేమ్ ఎడిత్ మేరీ బ్రౌన్ (1864–1956) ఒక బ్రిటిష్ వైద్యురాలు మరియు వైద్య విద్యావేత్త. ఆమె 1894లో క్రిస్టియన్ మెడికల్ కాలేజీని పంజాబ్‌లోని లూధియానాలో స్థాపించింది. ఇది ఆసియా ఖండంలోనే మహిళలకు మొదటి వైద్య శిక్షణా కేంద్రం. ఆ కళాశాల ప్రిన్సిపాల్‌గా అర్ధశతాబ్దం పాటు ఆమె సేవలందించారు. ఆధునిక పాశ్చాత్య పద్ధతులతో భారతీయ మహిళా వైద్యులు మరియు మంత్రసానులకు బోధనలో మరియు శిక్షణలో మేరీ బ్రౌన్ ఒక మార్గదర్శకురాలు.

ఎడిత్ మేరీ బ్రౌన్ 1864లో కంబర్‌ల్యాండ్‌లోని వైట్‌హావెన్(UK)లో ఐదుగురు సోదరీమణులలో నాల్గవది. చిన్నతనంలోనే ఆమె తండ్రి మరణించడంతో కుటుంబం లండన్‌కు వెళ్లింది. ఆమె పెద్ద అక్క ఒక మిషనరీ కావడంతో బ్రౌన్‌కు వైద్యం మరియు మిషన్‌పై ఆసక్తి కలగడానికి తోడ్పడింది. ఆమె 1882లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోని గిర్టన్ కళాశాల నుండి ఆనర్స్ డిగ్రీ లో ప్రవేశం పొంది పట్టభద్రులైన మొదటి మహిళల్లో ఒకరు. గ్రాడ్యుయేషన్ తర్వాత ఆమె ఎడిన్‌బర్గ్ లోని లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ ఉమెన్ లో వైద్య విద్యను అభ్యసించింది. 1891లో ఆమె వైద్య వృత్తి చేపట్టుటకు అర్హత

పొందింది. బాప్టిస్ట్ మిషనరీ సొసైటీ మేరీ బ్రౌన్‌ను పంపగా ఆమె 1891 నవంబర్ 9న భారతదేశానికి మిషనరీ వైద్యురాలిగా వచ్చింది.

1881లో, గ్రీన్‌ఫీల్డ్ సిస్టర్స్ లుథియానాలో వైద్య పరిచర్యను ప్రారంభించారు. వారు స్కాట్లాండ్ నుండి వచ్చిన సువార్తికులు మరియు విద్యావేత్తలు. లూథియానాలోని ప్రస్తుత క్రిస్టియన్ మెడికల్ కాలేజీ నందు వైద్య శిక్షణ మరియు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలకు (Medical Training and Health Care Services Program) వీరి వైద్య పరిచర్య మార్గదర్శకంగా ఉంది. గ్రీన్‌ఫీల్డ్ సిస్టర్స్ మరియు వారి సహచరులు హెల్త్ కేర్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్‌ని నిర్వహించినప్పుడు, డాక్టర్ ఎడిత్ మేరీ బ్రౌన్ 1893లో వారితో కలిసి పని చేశారు.

## మహిళా శిక్షణా కేంద్రం

ఆమె భారతదేశంలోని వైద్య పరిస్థితులను చూసి దిగ్భ్రాంతికి గురై మహిళలకు, ముఖ్యంగా మంత్రసానులకు వైద్య మెళుకువలలో శిక్షణను అందించాల్సిన అవసరం ఉందని భావించింది. అజ్ఞానం, నిరక్షరాస్యత, పర్దా వ్యవస్థ వంటి సాంఘిక రుగ్మతలతో మౌనంగా బాధపడుతున్న మహిళలు నిర్లక్ష్యానికి గురై వాటి కారణంగా వైద్యం పొందలేక పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె దీన్ని మార్చవలసి వస్తే, ఈ బృహత్తర సేవకై శిక్షణ పొందిన వ్యక్తుల బృందం అవసరమని నిర్ణయించుకుంది.

మహిళా మిషనరీల బృందం లూథియానాలో 3 రోజుల పాటు సమావేశమైంది. ఫలితంగా లూథియానాలో 30 పడకలతో అద్దె భవనంలో వైద్య పాఠశాలను ప్రారంభించారు. జనవరి 1894లో, లూథియానాలోని పాత పాఠశాల ఇంటిని బ్రౌన్‌కి అద్దెకు ఇవ్వడంలో సహాయం చేయడానికి బ్రిస్టల్‌లోని ఒక మహిళ 50 పౌండ్లు (ఇప్పుడు 5,085 పౌండ్లు) విరాళంగా ఇచ్చింది. 1894లో నార్త్ ఇండియన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ క్రిస్టియన్ ఉమెన్‌ని డాక్టర్ బ్రౌన్ మరియు ఆమె సహచరులు ప్రారంభించారు. వైద్య విద్య మరియు ఆరోగ్య సంరక్షణ సేవలలో భారతీయ పౌరులకు, ముఖ్యంగా మహిళలకు శిక్షణ ఇవ్వడం దీని ప్రధాన లక్ష్యం. శిక్షణ మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను ఏకీకరించడంలో ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ఆమె నలుగురు విద్యార్థులు మరియు నలుగురు అధ్యాపకులతో మహిళల కోసం క్రైస్తవ వైద్య శిక్షణా కేంద్రాన్ని, క్రైస్తవ మహిళల కోసం నార్త్ ఇండియా స్కూల్ ఆఫ్ మెడిసిన్‌ను ప్రారంభించింది. ఇది భారతదేశంలో మహిళల కోసం మొట్టమొదటి వైద్య పాఠశాల. ఈ సంస్థ వైద్య, నర్సింగ్ మరియు ఫార్మసీ పాఠశాలలతో పూర్తి కళాశాలగా మరియు 200 పడకలతో కూడిన ఆసుపత్రిగా ఆ తర్వాతి కాలంలో అభివృద్ధి చెందింది.

మహిళలచే ప్రారంభమైన ఈ సంస్థ 1947 వరకు స్త్రీలు మరియు పిల్లల కోసం నిర్వహించబడుతూనే ఉంది. 1947లో బ్రిటీష్ ఇండియా విభజన సమయంలో, పంజాబ్ భారతదేశం మరియు పాకిస్తాన్‌లుగా విభజించబడింది, ఫలితంగా లూథియానాలో వేలాది మంది ఊచకోతకు గురయ్యారు. కళాశాల మరియు ఆసుపత్రికి చెందిన చాలా మంది ముస్లిం ఉద్యోగులు పాకిస్తాన్‌కు పారిపోయారు, సిక్కు మరియు హిందూ శరణార్థులు సరిహద్దు దాటి వచ్చారు. హింస జరిగినప్పటికీ, కళాశాల మరియు ఆసుపత్రి ఈ దాడి నుండి సురక్షితంగా ఉన్నాయి. తీవ్రంగా గాయపడిన వారికి ఆసుపత్రి అత్యవసర కేంద్రంగా మారింది.

## క్రిస్టియన్ మెడికల్ కాలేజీ

1894 నుండి 1952 వరకు క్రైస్తవ మహిళల కోసం స్కూల్ ఆఫ్ మెడిసిన్‌గా ఉమెన్స్ క్రిస్టియన్ మెడికల్ కాలేజీగా అభివృద్ధి చెందింది. 1952లో క్రిస్టియన్ మెడికల్ కాలేజీగా పేరు మార్చబడి 1953 నుండి అప్‌గ్రేడ్ చేసిన యంబిబియస్ కోర్సులో పురుషులు మరియు స్త్రీలు ప్రవేశం పొందడానికి వీలు కల్పించబడింది.



క్రిస్టియన్ మెడికల్ కాలేజీ
లూథియానా

> ఆమె ప్రయత్నాల వల్ల చాలా మంది భారతీయ మహిళలు తమ ఆత్మలో రక్షణను, వారి శరీరంలో ఆరోగ్యాన్ని పొందారు.

1957 మార్చిలో బ్రౌన్ మెమోరియల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం పాఠశాల చరిత్రలో ప్రధాన మైలురాయి. నేడు అదే సియంసి హాస్పిటల్ ఒక ప్రధాన సంస్థ. మరియు క్రిస్టియన్ మెడికల్ కాలేజ్, డెంటల్ కాలేజ్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్సెస్ మున్నగు వానితో సేవలను విస్తరించింది. ఇది చుట్టుపక్కల ఉన్న పెద్ద ప్రాంతానికి ఉన్నత సేవలను అందించే రెఫరల్ హాస్పిటల్‌గా పనిచేస్తుంది. సియంసి కమ్యూనిటీ ఔట్ రీచ్‌లో పాల్గొంటూనే, ఇది అత్యంత అభివృద్ధి చెందిన ప్రత్యేక సేవలలో వేగంగా అభివృద్ధి చెందింది.

నవంబర్ 1951 నాటికి అనగా మేరీ బ్రౌన్ భారతదేశానికి వచ్చిన 60వ వార్షికోత్సవం నాటికి, కళాశాల ద్వారా 411 మంది వైద్యులు, 143 నర్సులు, 168 ఫార్మసీ పట్టభద్రులను మరియు 1,000 మందికి పైగా మంత్రసానులను తర్ఫీదు చేసింది. మేరీ బ్రౌన్ 1952లో ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేసి కాశ్మీర్‌కు వెళ్ళి 1956 డిసెంబర్ 6న తన 92వ ఏట శ్రీనగర్‌లో మరణించారు.

ఇప్పుడు లూథియానాలోని సియంసికి 127 సంవత్సరాల చరిత్ర ఉంది. ఇది పంజాబ్‌లోనే కాకుండా మొత్తం భారతదేశంలోనే ప్రాచీనమైన విద్యాసంస్థలు మరియు ఆసుపత్రులలో ఒకటిగా మరియు మేటిగా నిలిచింది. ఈ సంస్థ లూథియానా జిల్లాను ప్రపంచ పటంలో ఉంచడమే కాకుండా ఆ నగరం మరియు పంజాబ్, ఇతర ప్రాంతాల వైద్య సమస్యలను మునుపటి కంటే మెరుగైన మార్గంలో అందించడానికి విశేషంగా కృషిచేస్తూనే ఉంది.

### ముగింపు

**"నా పని ఒక రాజు కోసం"** అని ఆమె తరచుగా చెప్పేది. ఒక రాజుకు తగిన విధంగా ప్రతి ఆత్మకు ఆమె తన సేవలను అందించింది. ఆమె ప్రయత్నాల వల్ల చాలా మంది భారతీయ మహిళలు తమ ఆత్మలో రక్షణను, వారి శరీరంలో ఆరోగ్యాన్ని పొందారు.

మేరీ బ్రౌన్ చనిపోయినప్పటికీ, ఆమె చేసిన విశేషమైన సేవ యేసుక్రీస్తు పట్ల మనకు గల నిబద్ధతను మరియు దేశం పట్ల మన ప్రేమను సవాలు చేస్తూనే ఉంది. ఇలాంటి దృక్పథం ఉన్న మరెంతో మంది యువతీయువకులు దేవుని రాజ్య వ్యాప్తికై సంసిద్ధులు కావాలి. మన తరానికీ, రాబోయే తరాలవారికి మార్గదర్శులుగా నిలవాలి.

(యుఇయస్ఐ వారి ద్వైమాస పత్రిక 'క్యాంపస్ లింక్' లో ప్రచురింపబడిన వ్యాసం ఆధారంగా ఈ జీవిత చరిత్ర వ్రాయబడింది)

**References:**

https://en.wikipedia.org/wiki/Edith_Mary_Brown

https://en.wikipedia.org/wiki/Christian_Medical_ College,_Ludiana

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

విశాఖపట్నం హిందుస్థాన్ షిపార్డులో తయారు చేసిన బొలార్డ్ టగ్ 'బల్బీర్ను భారత నౌకాదళానికి అప్పగించినట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది. ముంబయి డాకార్డులో నిర్వహించి కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కమాండర్ జేపీ గుప్తా, కమొడోర్ కుంజమాన్ మాట్లాడారు. 50 టన్నుల సామర్థ్యం గల బొలార్డ్ టగ్ నిర్మాణంతో షిప్ యార్డులో 200వ వెసల్ తయారు చేసిన మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. నౌకాదళ అవసరాల కోసం నిర్మించిన ఈ వెసల్ 12 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తుందని వెల్లడించారు.



# కర్తవ్యం

- సి. హెచ్. శ్యామలా రాణి

**రా**బోయే కాలములో జరుగబోయే దాని గురించి ఆలోచిస్తే అంతా అగమ్యగోచరం అయోమయం. గడచిన సంవత్సరము ఏమి మిగిల్చింది? కన్నీళ్లను, కష్టాలను తప్ప. కరోనా రాక్షసి రెండోసారి కూడా విజృంభించి చేతికి అందిన వారిని, వారి జీవితాలను చిదిమేసింది. ఇప్పుడు తగుదునమ్మా అంటూ ఒమిక్రాన్ పేరుతో కొత్తరూపం దాల్చింది. వరదలు, తుఫానులు, రోడ్డు ప్రమాదాలు... ఎప్పుడూ వినని, ఊహించని సంఘటనలు అనుభవిస్తూ జనాలు చిత్తు చిత్తయ్యారు.

ఇవన్నీ ఏమి ఎరగనట్టు అనలు తనకేమీ సంబంధం లేనట్టే కొత్త నంవత్సరం... చాలా క్యాజువల్‌గా... ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా వచ్చేసింది. మనకేమి ఎదురవనున్నదో ఎవరికి తెలుసు? మనకి కలుగబోయే కొత్త అనుభవాలు, అనుకోని మార్పులు... కొత్తగా తలెత్తే అవసరాలు ఎవరూహించగలరు? ఇలా నా ఆలోచనలు పరిపరి విధాలుగా ముంచెత్తాయి. ఆ ఆలోచనల్లో మునిగిపోతూ... ఎంతో నిరాశ, నిస్పృహకు గురయ్యాను. కొత్త సంవత్సరం పట్ల ఎలాంటి ఆశ, ఆసక్తి లేదు. ఈ సంవత్సరాంతంలో న్యూఇయర్ కేకు కోసం వెళ్తూ రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా చెల్లాచెదరుగా పడిన నా ప్రియమిత్రుల మరణం నన్ను ఇంకా దిగ్భ్రాంతి, దిగులు అనే ఊబిలోకి కుదేసింది.

అరే! నేను పోయి వాళ్ళు బ్రతికున్న బాగుండేదేమో! కనీసం ఒక్క సారయినా 'సువార్తను' వినే అవకాశం వస్తుందేమో! అనిపించింది. "నీ ప్రియ మిత్రులు

> “ఈ క్రొత్త సంవత్సరములో ఎలా ఉండాలో, ఏమి చేయాలో బోధపడసాగింది. రాబోయే కాలంలో ఎదురునిల్చే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో... వాటి విషయంలో దేవుడు నన్నేమి చేయమని కోరుతున్నాడో అవగాహనకు వచ్చింది.

బ్రతికుండగా సువార్తను ఎందుకు చెప్పలేక పోయావు?” ఎవరో చెంపను చెళ్ళు మనిపించినట్లు హఠాత్తుగా గుర్తొచ్చి వణికి పోయాను. అవును! సువార్తను పంచుకోవడానికి ఎన్నో అవకాశాలు వచ్చాయి. ఉపయోగించుకోలేక పోయాను... నేను చేసిందేమిటి?... అసలు చేయకుండా వదిలేసిందేమిటి? ఇసికి వాళ్ళిద్దరినీ తీసికెళ్ళాలని ఉబలాటపడ్డానే గాని ఏనాడు వ్యక్తిగతంగా సువార్త చెప్పలేకపోయాను.

“ఈ ప్రపంచంలో మనము బ్రతికేది ఒక్కసారే. చేయ దల్చుకున్న ఏమంచి పనైనా, ఏమనిషి కోసం, ఏ ఆత్మ కోసం చేయాలనుకున్న ఏ రకమైన సేవైనా, ఏ జంతువు పట్ల చూపదల్చుకున్న కరుణైనా ఇప్పుడే చేయాలి. నిర్లక్ష్యం చేయకూడదు. ఎందుకంటే ఈ దారి వెంట మళ్ళీరాం కదా. ఎక్కడో చదివిన జ్ఞాపకం...

మూడు పూట్ల తినడానికి అవసరానికి మించి రకరకాల పదార్థాలు ఉన్నా మిగిలినపుడు పడేశానే గాని ఆకలికి నకనక లాడేవారు గుర్తుకురాలెదెందుకు?

ఎదుటి వారు ఆర్థికంగా చితికి పోయి...అప్పుల పాలై... తీర్చలేక ఆత్మహతలు చేసుకుంటుంటే ఒక్కపైసా వారికి ఇవ్వలేక పోయానెందుకు?

హడావిడి జీవితములో... పరుగులెత్తే కాలంతో పోటీ పడుతూ, లేస్తూ క్షణము తీరిక లేక... హృదయ వేదనల్లో బాధల్లో ఉన్న వారికి ఆత్మీయతతో అప్యాయంగా ఒక పలకరింపు మాట చెప్పలేక పోయానెందుకు?

చేతనైయుండి... చేయగలిగిన స్తోమత ఉండి కూడా ఎదుటి వారికి చిన్న చిన్న సహాయాలు కూడా చేయలేక పోయానెందుకు?

ప్రేమతో పంపుదామనుకున్న పూలమంజరి మర్చిపోవడం వల్ల అది కాస్త వారి శవపేటికకు పుష్పగుచ్ఛంగా మారింది.

విషయాలు ఒకొక్కటి గురొచ్చి హృదయం బరువెక్కింది. నా కన్నీరు నేను చదువుతున్న వాక్యభాగంను తడిపి హైలైట్ చేసింది.

ప్రభువా... ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోక రాజ్యంలో ప్రవేశింపడుగాని... నా తండ్రి చిత్తం ప్రకారం చేయువాడే ప్రవేశించును. ఆ దినమున అనేకులు నన్ను చూసి ప్రభువా మేము నీ నామము ప్రవచింపలేదా? దయ్యములు వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేక అద్భుత కార్యములు చేయలేదా?అని చెప్పుదురు. (మత్తయి 7-9 అధ్యాయాలు)

... అప్పుడు నేను అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండి... నేను మిమ్మును ఎన్నడును ఎరుగనని చెప్పుదును.

“నేను కనికరమును కోరుతున్నాను బలిని కోరను” అను వాక్యభావమేమిటో మీరు వెళ్ళి నేర్చుకొనుడి’.

“ఆయన ఆ జనసమూహమును చూసి, వారు కాపరి లేని గొఱ్ఱెల వలె విసిగి చెదరి యున్నందున వారి మీద కనికరపడి...”

ఈ మాటలు చదువుతుండగా మరో వాక్యం గుర్తొచ్చింది. “కనికరం గలవారు ధన్యులు వారు కనికరం పొందుదురు”.

దేవుడు ఇంత స్పష్టంగా మాట్లాడినప్పుడు.. మౌనంగా వింటూ రోదించాను. ఈ క్రొత సంవత్సరంలో ఎలా ఉండాలో, ఏమి చేయాలో బోధపడసాగింది. రాబోయే కాలంలో ఎదురునిల్చే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో... వాటి విషయంలో దేవుడు నన్నేమి చేయమని కోరుతున్నాడో అవగాహనకు వచ్చింది.

మనుష్యుడా! ఏది ఉత్తమమో అది నీకు తెలియ జేయబడి ఉన్నది. న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును, ప్రేమించుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించడం ఇంతేకదా యెహోవా నిన్నడుగుచున్నాడు (మీకా 6:8).

నా ఆలోచనలకు, దిగుళ్ళకు ఒక పరిష్కారం దొరికి నా కర్తవ్యం కళ్ళెదుట నిల్చింది.

సి. హెచ్. శ్యామలా రాణి, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి. జోన్

# ఎంత బాగుండు!

కోరలు చాస్తున్న కరోనాకు భయపడుతున్నట్లు
ఉగ్రత చూపించే దేవునికి భయపడితే ఎంత బాగుండు

కరోనా పాజిటివ్ వ్యక్తులకు దూరంగా ఉన్నట్లు
పాపమలినం అంటకుండా పవిత్రంగా ఉంటే
ఎంత బాగుండు

కరోనా రాకుండా తనవారిని కాపాడుకోవాలనే
తపన ఉన్నట్లు – కుటుంబ రక్షణ కొరకు
పరితపిస్తే ఎంత బాగుండు

లాక్ డౌన్ కాలంలో సెల్ ఫోన్‌కు
కేటాయించినంత కాలము
ప్రార్థన, వాక్యధ్యానంకు కేటాయిస్తే ఎంత
బాగుండు



కరోనా కాటుకు బలైన మనవారి కొరకై
గుండెలవిసేల రోధించినట్లు – మిగిలిన వారి
రక్షణ కొరకై కన్నీరు కార్చితే ఎంత బాగుండు

కరోనా కాలంలో కేవలం ఆన్‌లైన్ ఆరాధనతో
సరిపెట్టుకోకుండా ఆది సంఘంలో ఇంటింటా
రొట్టె విరిచినట్లు – ప్రతి క్రైస్తవ గృహం ఒక
మందిరం అయితే ఎంత బాగుండు

దేశంలో కరోనా పాజిటివ్ కేసులు పెరిగినట్లు –
నూతనంగా రక్షించ బడుతున్న వారి సంఖ్య
పెరిగితే ఎంత బాగుండు

రాబోయే వేవ్‌లో పిల్లల్ని కాపాడుకోవాలి అనే
ఆక్రంధన ఉన్నట్లు – రానున్న తరానికి మన
పిల్లలు ఓ మంచి మార్గదర్శకుల్లాగా ఉండాలన్న
కన్నీటి వేదన ఉంటే ఎంత బాగుండు

ప్రపంచ పటంలో ఓమిక్రాన్ విస్తరిస్తున్నట్లు
దేశంలో క్రైస్తవ్యం వ్యాపిస్తే ఎంత బాగుండు

దేశ ప్రజల క్షేమం, భద్రత కొరకు ప్రభు పాదాల
చెంత కన్నీరు కార్చే నిజ క్రైస్తవుడు దేశ ప్రధాని
అయితే ఎంత బాగుండు.

కందెగారి రాజురెడ్డి–శ్రీజ
సంగారెడ్డి

# UESI-TS Missions Department




Mission minded people program was held from 10th Dec to 12th Dec 2021 at UESI -TS study center, Jinnaram.

| | |
|---|---|
| Total Delegates | : 27 |
| Boys | : 22 |
| Girls | : 3 |
| Families | : 2 |

The whole program went well by the grace of Almighty God.

The Word of God is powerful and in each session the delegates were challanged to serve and work in the Mission fields.

The delegates commited themselves to serve and work as Mission minded servents for God in this nation.

God used all the resource persons .

Br.John Paul, Br.K Ravi Kumar, Br.Israel, Br.Abhisak, Br.Yellaswami, Br.Prathap, Br.Prabhakar, Br.E.J.Moses, Br.D.Rajesh mightly.

Every Delegate was equipped and got their doubts clarified. They enjoyed the presence of God throughout the program.

Directors (Br.Anil and Br.Ravi) organised the whole camp very well.

I thank Dept.Secretary Br.Chittibabu for his guidance and support.

Finally I (Manikanta ) thank God for the opportunity to work as Coordinator for this camp.

Please pray

1) For decisions made by delegates.
2) That God may encourage and speak with them to move North India.

**M.Manikanta**

Coordinator

Mission Minded people Camp

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

మరొక నూతన సంవత్సరమును దయా కిరీటముగా దయచేసిన దేవునికి వందనములు. నూతన సంవత్సరంలో ప్రవేశించిన మనం గడచిన సంవత్సరంలో ఎలా జీవించామని పరిశీలన చేసుకుంటూ క్రొత్త నిర్ణయాలతో నూతన సంవత్సరములోనికి ప్రవేశించాం. ఎవరైనా ఈ సంవత్సరం ఎక్కువగా, నేను ప్రేమించే విషయంలో ఎదగాలని నిర్ణయం తీసుకున్నారా? గతించిన సంవత్సరం కంటే నూతన సంవత్సరంలో మరి ఎక్కువగా ప్రేమ కలిగి జీవించాలని నిర్ణయం తీసుకుంటే అది వాక్యానుసారం. “ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్పమరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు” (రోమా 13:8). రెండు విషయాలు పౌలు తెలియజేస్తున్నారు. 1. ఎవరికీ అచ్చియుండవద్దు 2. పొరుగువానిని ప్రేమించు. ఒకటి ఉండకూడనిది (అప్పు - దీనిని నెట్టివేయాలి), మరొకటి ఉండవలసినది (ప్రేమ - దీనిని పట్టుకోవాలి). ఈ సంవత్సరం ఉండకూడని వాటిని తగ్గించుకొని, ఉండవలసిన వాటికీ ఎక్కువ అవకాశం ఇద్దాం. “ప్రేమ పొరుగువానికి కీడు చేయదు గనుక ప్రేమకలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే. మరియు మీరు కాలమునెరిగి, నిద్రమేలుకొను వేళయైనదని తెలిసికొని, ఆలాగు చేయుడి” (రోమా 13:10-11). ప్రభువు మనలను ఎక్కువగా ప్రేమించే వారిగా చేయును గాక.

మీ అందరికి నూతన సంవత్సర శుభములు. దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

### స్తుతించండి

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దాన్ని బట్టి
2. డిసెంబర్ మాసంలో స్టాఫ్‌కు క్రిస్మస్ గిఫ్ట్ ఇవ్వగలిన దాన్ని బట్టి
3. మరొక నూతన సంవత్సరమును బట్టి

### ప్రార్థించండి

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. మహేశ్వరం ప్రాపర్టీ పనులకు అవసరమైన రూ.5 లక్షల కొరకు
3. ఈ మాసంలో ఉన్న శిష్యత్వ శిబిరాల గురించి
4. ఫిబ్రవరి మాసంలో చెల్లించవలసిన థర్డ్ ఫేజ్ స్టాఫ్ ఇన్సూరెన్స్ గురించి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

**UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs.**
**Dec-21**

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| Opening Balance | 1,044 | Field Staff Salaries | 4,05,571 |
| General Contribution | 5,94,008 | Office Staff Salaries | 1,09,836 |
| Staff Support | 1,02,200 | Staff TA Payable | 61,506 |
| | | Missionary Upholders Trust | 7,800 |
| | | Repairs & Maintenance | 14,451 |
| | | Staff Conference | 30,000 |
| | | UESI | 25,000 |
| | | NEGF | 3,000 |
| | | Bihar State Support | 16,000 |
| | | Gratuity Fund | 15,600 |
| | | Closing Balance | 8,488 |
| **Total** | **6,97,252** | **Total** | **6,97,252** |

**OTHER FUNDS**

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| UESI (Support from EGF's) | 2,16,880 | UESI | 2,16,880 |
| Staff Christmas Gift | 2,48,500 | Staff Christmas Gift | 2,30,000 |
| | | Staff Christmas Gift Closing Balance | 18,500 |
| **Total** | **4,65,380** | **Total** | **4,65,380** |



# ONE REQUEST

Dear Master for this coming year
Just one request I bring:
I do not pray for happiness,
Or any earthly thing
I do not ask to understand
The way Thou leadest me,
But this I ask: Teach me to do
The thing that pleaseth Thee.
I want to know Thy guiding voice,
To walk with Thee each day.
Dear Master make me swift to hear
And ready to obey.
And thus the year I now begin
A happy year will be
If I am seeking just to do
The thing that pleaseth Thee.

ONE REQUEST

Taken from https://www.learnreligions.com/prayerful-christian-new-years-poems-701098

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)